**7 వ తరగతి** **సంగ్రహణాత్మక మదింపు – II** **సాంఘికశాస్త్రం**

విద్యార్థి పేరు : ______________________ సమయం : 2.30 గం .

రోల్ నెం. : ____________ సెక్షన్ : ______ మార్కులు : 100 మార్కులు

| విద్యా ప్రమాణాలు | AS -1 | AS -2 | AS -3 | AS -4 | AS -5 | AS -6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-23 | 24 | 25,26 | 27 | 28,29 | 30 | 30 |
| మార్కులు | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడ్ | | | | | | | |

**I.విషయావగాహన** **40 మార్కులు**

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండిటికి జవాబులు వ్రాయండి** **2X10=20 మార్కులు**

1.ఫ్రాన్స్ కు మూడు వైపులా సముద్రాలు ఉన్నందువల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి ?

2.నైజీరియా ప్రజలకు భూమధ్యరేఖా ప్రాంతపు అడవులు ఎలా ఉపయోగపడుతున్నాయి ?

3.పరిశ్రమల వల్ల జరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి కల మార్గాలను తెల్పండి ?

4.చోళ సామ్రాజ్యంలో 'సభ' అనే కమిటీకి సభ్యుడుగా ఎన్నిక కావడానికి అర్హతలేవి ?

**ఆ) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** **2X5=10 మార్కులు**

5.కాగితాపు పరిశ్రమకు అతి ముఖ్యమైన ముడి పదార్థాలేవి ?

6.కాకతీయ రాజుల గురించి తెలిపే ఆధారాలను తెలపండి ?

7.త్రిపక్ష పోరాటంలో పాల్గొన్నవారు ఎవరు ?

8.గ్రామాలకు రవాణా సౌకర్యాల కల్పన ఎందుకు ముఖ్యమైనది ?

**ఇ) క్రింది అన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి** **5X1=5 మార్కులు**

9.గరిష్ఠ స్థాయిలో బాష్పీభవనం ఎక్కడ జరుగుతుందని భావిస్తున్నావు ?

10.నైజీరియా రైతులు తమ ఆహారం కోసం పండించే పంటలు ఏవి ?

11.నైజీరియాకు మూడు వైపులా ఆనుకుని ఉన్న దేశాల పేర్లు రాయండి ?

12.ఆంధ్ర ప్రదేశ్ లో ద్రాక్ష పళ్ళు ఏ ప్రాంతం లో పండుతాయి ?

13. బహమనీ వంశస్తుల ఆధీనంలో ఉన్న రెండు ముఖ్య నగరాలు ఏవి ?

**ఈ) కింది వానిలో సరైన జవాబును బ్రాకెట్లలో సూచించండి** **10X1/2=5 మార్కులు**

14.1977లో వచ్చిన తుఫాను మూలంగా కృష్ణా జిల్లాలో ఈ గ్రామం లో చాలామంది చనిపోయారు ( )
ఎ) అవనిగడ్డ బి) దివిసీమ సి) ఐలూరు డి) పెనమకూరు

15.భావనపాడు లోని ముఖ్య మైన పంట ( )
ఎ) వరి బి) జొన్న సి)గోధుమ డి) చెరకు

16.యూరప్, ఉత్తర అమెరికా ఖండాలను వేరు చేయునది ( )
ఎ) అట్లాంటిక్ మహాసముద్రం బి) యూరల్ పర్వతాలు సి) మధ్యధరా సముద్రం డి) నల్ల సముద్రం

17. ఈ రవాణాకు ఖర్చు తక్కువ ( )
ఎ) రోడ్డు రవాణా బి) విమాన రవాణా సి) జల రవాణా డి) రైలు రవాణా

18.కొలంబస్ పశ్చిమంగా ప్రయాణంచేసి మొదటగా చేరుకున్న ప్రాంతం ( )
ఎ) అమెరికా బి) వెస్ట్ ఇండీస్ సి) భారతదేశం డి) చైనా

19. ఫ్రాన్స్ లో పంచదారను దీనినుండి తయారు చేస్తారు ( )
ఎ) ద్రాక్ష బి) బంగాళదుంప సి) బీటు దుంప డి) చెర్రీస్

20. ఫ్రాన్స్ లో 50 శాతం విద్యుత్తు దీని నుండీ లభిస్తుంది ? ( )
ఎ) థర్మల్ శక్తి బి) జల విద్యుత్ సి) అణువిద్యుత్ డి) సముద్ర అలలు

21. దక్షిణాఫ్రికా లోని 'కింబర్లీ ' దీనికి ప్రసిద్ధి ( )
ఎ) బంగారం బి) వజ్రాలు సి) రాగి డి) ఇనుము

22.నైలు నది వరప్రసాదం ( )
ఎ) ఈజిప్టు బి) నైజీరియా సి) అంగోరా డి) దక్షిణాఫ్రికా

23. పోచంపల్లి చేనేత కార్మికులు నేసే ప్రత్యేకమైన చీరలను ఏమంటారు ? ( )
ఎ) నూలుచీరలు బి) ఇక్కత్ చీరలు సి) పట్టు చీరలు డి) నార చీరలు

**II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం** **10 మార్కులు**

**24.ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి** **1X10=10 మార్కులు**

ఆఫ్రికా ఖండంలో నైజీరియా దేశం పడమర దిక్కులో ఉంది.ఇది ఒకప్పుడు బ్రిటీష్ వారి వలస రాజ్యం భారతదేశం లాగానే ఈదేశం కూడా ఎన్నో పోరాటాల తర్వాత స్వాతంత్ర్యం సాధించింది. నైజీరియా దక్షిణ భాగం భూమధ్యరేఖకు దగ్గరగా ఉండటం వల్ల ఇక్కడ కనపడే వృక్షజాతి ఉత్తర భాగంలో కనపడదు నైజీరియా ఉత్తర భాగం ఎడారి ప్రాంతం.

***నైజీరియాలోని సహజ వృక్ష సంపదను గురించి వ్రాయండి ?***

(లేదా)

బుట్టలు తయారు చేసేవారు, నేతపనివారు వారి జీవనానికి సరిపోయేంత ఆదాయాన్ని పొందలేక పోతున్నారు. మొత్తం ఆదాయంలో రవాణా ఖర్చులు, ముడి పదార్థాల క్రిందే చాలా డబ్బు ఖర్చవుతుంది. చేనేత కార్మికులు మర మగ్గాలతో పోటీ పడలేక పోతున్నారు.

***బుట్టల అల్లకంలో, నేతపని లో సరిపడునంత ఆదాయం లభిస్తుందని నీవు భావిస్తున్నావా ?.***

**III.సమాచార నైపుణ్యాలు** **15 మార్కులు**

25. భూమి రకాలు 5x2 = 10మార్కులు

చోళుల శాసనాలు భూములలో రకాలను ఈవిధంగా పేర్కొనారు

| | | |
|---|---|---|
| **వెల్లన్ వాగై** | : | బ్రాహ్మణేతరులైన రైతులకు చెందిన భూమి |
| **బ్రహ్మదేయ** | : | బ్రాహ్మణులకు బహుకరించిన భూమి |
| **శాలభోగ** | : | పాఠశాల నిర్వహణకు ఉపయోగించే భూమి |
| **పల్లిచ్చందం** | : | జైన సంస్థలకు విరాళం ఇచ్చిన భూమి |
| **దేవదాన , తిరునమత్తుక్కని** | : | దేవాలయాలకు బహుకరించిన భూమి |

**కింది ప్రశ్నలకు జవాబులివ్వండి**

1.ఏయే రకాల భూములను గురించి శాసనాలలో పేర్కొన్నారు ?

2.జైన సంస్థలకు విరాళాలు ఇచ్చిన భూమిని ఏమనేవారు ?

3.వెల్లన్ వాగై ఎవరికి చెందిన భూమి ?

4.చోళుల మత సామరస్యాన్ని తెలిపే అంశమేది ?

5.విద్యాభివృద్ధికై ఉపయోగించే భూమి ఏది ?

26. మీకు తెలిసిన రెండు ప్రదేశాల మధ్య వివిధ రకాల బస్సులలో ప్రయాణించడానికి పట్టే సమయం, చార్జీల వివరాలను వ్రాయండి 5 మార్కులు

**IV.సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన - ప్రశ్నించడం** **10 మార్కులు**

27.ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి 1x10=10 మార్కులు

ప్రాచీన కాలంలో స్త్రీలకు పరిపాలన ఎందుకు కష్టతరంగా ఉండేది ? ఇది నేటికి భిన్నమైనది ఎట్లు ?

(లేదా)

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలింపబడాలని అనుకుంటున్నావా ? ఎందువల్ల ?

Edited with the trial version of Foxit Advanced PDF Editor
To remove this notice, visit: www.foxitsoftware.com/shopping

**V.పటనైపుణ్యాలు** **15 మార్కులు**

28. ఆంధ్రప్రదేశ్ పటంలో విమానాశ్రయాలు కల ప్రాంతాల పేర్లను వ్రాయండి . 10 మార్కులు







**29.ఆంధ్రప్రదేశ్ పటంలో క్రింది వానిని గుర్తించండి**

**5X1=5 మార్కులు**

1.విశాఖపట్నం
2.కాకినాడ
3.మచిలీపట్నం
4.విజయవాడ
5.బంగాళాఖాతం

**VI. ప్రశంస, సున్నితత్వం** **10 మార్కులు**

**30.ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి** **1X10=10 మార్కులు**

'రవాణా వ్యవస్థ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుంది' ఈ అభిప్రాయాన్ని సమర్థించండి ?

(లేదా)

కాగితం లేని ప్రపంచాన్ని ఊహించండి. కాగితానికి బదులుగా దేన్ని ఉపయోగించాలో ఆలోచించండి ?